



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 30, జూన్, 2025





# అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా

- 76 జీవోను ఇల్లందు పట్టణంలో అమలు చేయాలి
- సింగరేణి నిర్వసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలి
- రానున్న ఎన్నికల్లో సిపిఐ క్యాడర్ సైనికుల్లా పని చేయాలి

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - దేశంలోని ప్రజలందరికీ ఎర్ర జెండా అండగా ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో బొల్లి కొమరయ్య, కుమ్మరి రవీందర్‌ల అధ్యక్షతన జరిగిన సిపిఐ ఇల్లందు పట్టణ 18వ మహాసభల్లో ఆయన మాట్లాడారు. మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం సమంజసం కాదని, ఎన్కౌంటర్ల పేర మనుషులను చంపడం క్షమించరాని విషయమని అన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందన్నారు.

2లో



## గిరిజన యువతులు వ్యాపారంలో అభివృద్ధి చెందాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

4లో



7లో

## పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు...

విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com


విలేకరులు కావలెను

ఖమ్మంజిల్లాలో ని మండలాల నుండి రూరర్ రిపోర్టర్ల్ కావలెను..

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రస్ :

సూర్య సత్యనారాయణ పి,
ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ :
91820 39525





## గుడిపాడు ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గుడిపాడు ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో వనమా కాలనీ, జయమ్మ కాలనీ వికలాంగుల కాలనీ లో ఆదివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో భాగంగా టీబి పరీక్షలు హెచ్ఐవి పరీక్షలు హెపటైటిస్ బిసిపిలిస్, బీపీ షుగర్, సీజనల్ వ్యాధులు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 60 మందికి పైగా పేషంట్లని పరీక్షించారు. సీజనల్ వ్యాధులు, పర్సనల్ హైజిన్ గురించి హెల్త్ కు సంబంధించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో టీబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, గుడిపాడు ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## 800 మెగావాట్ల ప్లాంటు కేటిపిఎస్‌కు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తా : ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పాల్వంచలో కేటిపిఎస్ 8దశ సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని శనివారం రాత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో కేటిపిఎస్ 8వ దశ సాధన కొరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, 800 మెగావాట్ల ప్లాంటు కేటిపిఎస్ కు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8 వ దశ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

### 11 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం

### పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు పరారీలో మరో ముగ్గురు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 28 న పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెజీనా స్కూల్ సమీపంలో ఎసై కె.సుమన్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఏపీ 28 సిఎల్ 3399 నెంబర్ గల రెనాల్ట్ డస్టర్ కారులో నిషేధిత గంజాయిని తరలిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా మరో ముగ్గురు వ్యక్తులు పారిపోయారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు కందిమళ్ళ శ్రీహరి, ఎస్.కె.జావిద్, జొన్నలగడ్డ రాకేశ్ రెడ్డిలను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి 11.100 కేజీలు నిషేధిత గంజాయి, నేరానికి ఉపయోగించిన కార్ ఏపీ 28 సీఎల్ 3399 ను, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.

## ముదిరాజ్ జిల్లా అధ్యక్షునిగా గందే సదానందం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షునిగా ఇల్లందు పట్టణానికి చెందిన గందె సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర శివయ్య ముదిరాజ్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజ్ కులస్తుల సమస్యల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. కులంలో అట్టడుగున జీవిస్తున్న వర్గాలకు చేయూతనిచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అయితే సదానందం తన చిన్నతనం నాటి నుండి కాంగ్రెస్ అభిమాని, ఇల్లందు పట్టణ పార్టీలో కూడా అనేక పదవులను అలంకరించారు. ప్రస్తుతం ఆయన ఇల్లందు జెకె కాలనీలోని హరిహర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గా భక్తులకు సేవలను అందిస్తున్నారు. సదానందం నియామకం పట్ల పలువురు ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా

మొదటి పేజీ తరువాయి

దేశ సంపదను బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం ఏమిటని ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమంది మావోయిస్టులను హతమార్చడం జరిగిందని ఆరోపించారు. మావోయిస్టులతో తాము చర్చలు జరపమని, చంపుతామనడం బిజెపికే సాధ్యమన్నారు. ముఖ్యంగా దేశంలో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చాలనే కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో తాగునీటి సమస్య, విద్య, వైద్యం మరింత మెరుగుపడాలని కోరారు. దేశంలో సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, సిపిఐ పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే బ్రిటిష్ విధానాలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, అవి ముక్కలుగా చీలిపోయాయన్నారు. ప్రజా బాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్రజాస్వామిక హామీలను ప్రకటించడం జరిగిందని, వాటిని అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. తమ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు స్థానాల్లో నాలుగు స్థానాలను గెలుపొందినట్లు పేర్కొన్నారు. సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగానే చాలావరకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి తో భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో ఉపాధి అవకాశాలు లేక ఎంతో వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లందుపై దృష్టి సారించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి సాగు, తాగు మీరు అందించాలని కోరారు.



ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి వల్ల భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీ మాదిరిగానే జెకె 5ఓసి పొడిగింపు ప్రాజెక్టును అదేవిధంగా నిర్వాసితులకు ప్యాకేజ్ అందించాలని డిమాండ్ చేశారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు విషయంలో నిర్వాసితుల పక్షాన పోరాడేనందుకు సిపిఐ, ఏఐటీయుసీతో పాటు కలసివచ్చే వారిని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని, నిర్వాసితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇల్లందు ఏరియాలో బొగ్గు బావులు అంతరించిపోవడం జరిగిందని, కాచనపల్లి, గుండాల ప్రాంతాలలో బొగ్గు బావులు వెలుగు తీసి ఇల్లందుకు భవిష్యత్తు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఇల్లందులో పరిశ్రమలు రావాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ఇల్లందు పట్టణంలోని 8 వేల ఇండ్లకు 76 జీవో ద్వారా పట్టాలి వ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ భూమి, కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని, అవసరమైతే పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎండి నజీర్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, బంధం నాగయ్య, చాట్ల గణపతి, సుందర్, కమటం చంద్రకళ, అలుగు సరిత, తడికల శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే పార్టీ విస్తరణ

### పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** మతోన్మాద కార్పొరేట్ రాజకీయ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మంచి కంటి భవన్లో కొత్తగూడెం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు పార్టీ నిర్మాణం పని పద్ధతులు అంశంపై ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా పార్టీ విస్తరణ పెరుగుదల ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను ఐక్యం చేయాలని మతం పేరుతో జరిగే విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బిజెపి మతం పేరుతో ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ విధానాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. ప్రతి అంశాన్ని మత రంగు పులిమి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకుంటు ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని దుయ్యబట్టారు. దేశ సంపదను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రస్తుత రాజకీయాలు వ్యాపారం అయిపోయిన సందర్భంలో కుల మత రాజకీయాలు ముందుకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛమైన రాజకీయాలు పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రాజకీయాలలో విలువలు బతికే ఉన్నాయని నమ్మకం ప్రజలకు కల్పించాలని రాజకీయాలలో విలువలకు నిలువటద్దంగా కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి అనే విశ్వాసానికి రేకెత్తించాలని




తెలియజేసారు. వర్గ పోరాటాలకు ఆటంకంగా ఉన్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ఐక్యం చేయాల్సిన బాధ్యత వారిలో మతోన్మాదానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక అవగాహనను పెంపొందించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని గుర్తు చేశారు. మత రాజకీయాలపై ప్రజలను విభజించాలని చూస్తున్న వారికి ప్రజా సమస్యలను తీసుకొని పోరాటాల ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై పోరాటాల చేస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రచార అర్బాటమే తప్ప ఆచరణ కనపడట్లేదు ఆరోపించారు. కొత్తగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, నాయకులు ఆలేటి శ్రీను, అన్నవరపు ఇందిరా, పప్పుల ప్రమోద్, యస్ ఎస్ రాజు, వాణి, గడల నరసింహారావు, పద్మ, రజిత, మహేశ్వరి, బాలకృష్ణ, రాములు, రఘు, నాగదుర్గ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు చుట్టుపక్కల ప్రజల కోసమే సిద్ధార్థ హెల్త్ సెంటర్




## నేచ్యూరోపతి ఆక్యుపంక్చర్ చికిత్సల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు మాయం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సిద్ధార్థ నాచురోపతి ఆక్యుపంచర్ ప్రకృతి వైద్యశాల రానే వచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్ లాంటి మహానగరాల్లో వైద్య సేవలు అందించిన ఈ టీం ఇల్లందు పట్టణంలో కూడా తమ బ్రాంచ్ని ప్రారంభించింది. శనివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతులు మీదుగా స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రి పక్క రోడ్డులో సిద్ధార్థ నాచురోపతి ఆక్యుపంచర్ ప్రకృతి వైద్యశాలను ప్రారంభించారు. ఆహారపు అలవాట్లలో మార్పులు తెస్తూ మానవ జీవితాన్ని ప్రకృతికి దగ్గర చేస్తూ నేచురోపతి వైద్య విధానం ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయనున్నారు. ఇల్లందు ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి అతి తక్కువ ఖర్చుతో ఈ వైద్యాన్ని పొందే అవకాశం ఉందని నిర్వాహకులు ఎల్ వెంకన్న తెలిపారు. మానవ జీవితంలో అనేక రకాల ఆహార అలవాట్ల తో రోజుకు రోజుకు రోగాల బారిన పడుతున్నామన్నారు. విచిత్రమైన జబ్బులు మనిషి మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని, ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని, అప్పుడే మనిషి నూరేళ్లపాటు ఆనందంగా జీవిస్తాడని ఈ సందర్భంగా నిర్వాహకులు ఎల్ వెంకన్న తెలిపారు. అలాంటి మార్పు తీసుకురావడం కోసమే సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులను సైతం నయం చేయడానికి ఈ ఇల్లందు చుట్టుపక్కల ప్రజల కోసమే సిద్ధార్థ హెల్త్ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. వీటితోపాటు కైరో చికిత్స విధానాన్ని కూడా అందుబాటులోకి చేస్తున్నామని, గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, క్యాన్సర్ త దితర వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడుతుందని అన్నారు. స్వల్ప, దీర్ఘకాలిక జబ్బులను నయం చేయడమే తమ ప్రత్యేకత అని అన్నారు.

# నేడు ప్రజావాణి



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి .పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# శుభ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేత,మాజీ ఎంపీటీసీ సతీష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కాకర్ల గ్రామంలో జరిగిన శుభ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన కంపసాటి అప్పారావు సావిత్రి దంపతుల కుమార్తె మానస, కుమారుడు ఉదయ్ సాయి నూతన వస్త్రాలంకరణ,పంచకట్టు మహొత్సవంలొ సతీష్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ, పాతర్లపాటి వెంకయ్య, సోబ్బని లాలయ్య, కంచిపోగు రాజశేఖర్,కంపాసాటి వెంకటనారాయణ, ముతేశ్వరరావు, ఉదారి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆషాడ బోనాలు...






## సంస్కృతికి, సంప్రదాయాలకు నిలుటాద్ధం బోనాల ఉత్సవం

## భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున మహిళలు బోనాలు సమర్పణ

**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) –** ఆషాడ బోనాలు అనేది తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండుగలో భక్తులు తమ ఇలవేల్పు దేవతలకు నైవేద్యంగా బోనం అనే ప్రత్యేక వంటకాన్ని సమర్పిస్తారు. ఇది ముఖ్యంగా గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మహంకాళి, కట్ట మైసమ్మ, మొదలైన దేవతలకు బోనాలు సమర్పిస్తారు. ఆషాడ మాసం అనేది తెలుగు సంవత్సరంలో ఆరవ నెల, సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలల్లో వస్తుంది. ఈ మాసంలో బోనాలు జరుపుకోవడం తెలంగాణలో ఆనవాయితీ నిలిచింది. బోనం అంటే భోజనం లేదా నైవేద్యం అని అర్థం. మహిళలు ప్రత్యేకంగా కొత్త కుండలో వండిన అన్నం, పప్పు, కూరగాయలు, బెల్లం, ఇతర పదార్థాలను కలిపి బోనం తయారు చేస్తారు. ఆ తర్వాత, దానిని కుండలో ఉంచి, తమలపాకులు, పసుపు, కుంకుమతో అలంకరించి, నెత్తిపై పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయానికి తీసుకెళతారు. పురాణాల ప్రకారం, ఆషాడ మాసంలో దేవతలు తమ పుట్టింటికి వస్తారని భక్తుల నమ్మకం. అందుకే, తమ ఇలవేల్పు దేవతలను ఇంటికి వచ్చిన కూతురులా భావించి, భక్తితో బోనాలను సమర్పిస్తారు. బోనాల పండుగ సందర్భంగా, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతరలు నిర్వహిస్తారు. ఈ పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. బోనాలు సమర్పించే మహిళలు, పట్టుచీరలు, నగలు ధరించి అందంగా ముస్తాబై, సంప్రదాయ వస్త్రధారణతో కనిపిస్తారు. బోనాల ఉత్సవాలలో ఘటం ఊరేగింపు కూడా ఒక ముఖ్యమైన భాగం. ఇది ఒక రాగి లేదా ఇత్తడి కుండ, దీనిని దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళతారు. మొత్తంగా బోనాలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక ముఖ్యమైన పండగ. ఇది కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సంస్కృతిక వేదిక కూడా. ఆషాడమాసం బోనాల ఉత్సవాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గల గుర్రాల చెరువు గ్రామంలో వైభవంగా ఎంతో ఘనంగా నిర్వహించారు. గుర్రాల చెరువు గ్రామంలో ఆదివారం రోజు భక్తుల తల స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి స్వయంభంగా వెలిసిన కనకదుర్గమ్మ తల్లికి ఆలయానికి వెళ్లారు. అక్కడే పొయ్యి ఏర్పాటు చేసుకొని కొత్త కుండను పసుపు కుంకుమలతో అలంకరించి, బియ్యం,పాలు,బెల్లం వేసి ప్రసాదం(బోనం ) తయారు చేసి, ఆ కుండ పై మరో కుండ పెట్టి అందులో దీపం పెట్టి వేపాకులతో అలంకరించారు. మహిళలు బోనాలను తల మీద పెట్టుకొని మేళ తాళాలతో, వివిధ రూపాల అమ్మవారి వేషధారణలతో గ్రామంలోని ప్రధాన వీధుల మీదగా ఆషాడ బోనాల ఊరేగింపుగా సాగింది. గుర్రాలు చెరువు గ్రామంలో జరిగిన ఆషాడ బోనాల ఉత్సవంలో వివిధ గ్రామ దేవతల రూపాలతో కలిగిన వేషధారణ భక్తుల్ని ఎంతగానో ఆకర్షించాయి.

# గిరిజన దర్బార్ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

## భద్రాచలం ఐటీడీఏ పిఓ బి,రాహుల్



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) –** నేడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలో రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కొత్వాల అన్నారు. అనంతరం సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా కొత్వాల తో పాటు హాజరైన బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లను నిర్వాహకులు శాలువా షీల్డ్‌లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాలస్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, పాల్గొన్నారు.

# మీడియా సంస్థలపై దాడులను ఖండించండి

## బత్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు,సూర్య(మేజర్‌న్యూస్)–** మాహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయంపై దాడిని సిపిఎం బూర్గంపాడు మండలం కమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని సిపిఎం బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఛానల్ కార్యాలయంపై దాడిని ఖండించారని, దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని, అది కొందరికి నచ్చని యెడల అది అబద్ధం ప్రచారం అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఛానల్ కార్యాలయం పై దాడి చేసి శాంతి భద్రతలకు యుగాంతం కలిగించే వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో ఎవరికి వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు లేదన్నారు. రాజ్యాంగం హక్కులను కార్యాలయం దాడి హేయమైన చర్య అని ఆయన అన్నారు. స్వేచ్ఛను భయపెట్టి చర్యలు ప్రజాస్వా మ్యం విలువలకు విరుద్ధమని, ఈదాడులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# గిరిజన యువతులు వ్యాపారంలో అభివృద్ధి చెందాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**







**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన యువతులు వ్యాపారంలో నష్టపోకుండ అధిక లాభాలు పొంది అభివృద్ధి చెందాలని తమ కుటుంబాలను పోషించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలోని వైటిసిలో గిరిజన యువతలు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి యువతులకు వ్యాపారం లోని మెలకువలు సలహాలు సూచనలు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని మహిళల డిమాండ్‌ను బట్టి బట్టలు డిజైనింగ్ చేయాలని, మహిళలందరూ ఐకమత్యంగా ఉండి ముక్కోటి శ్రీరామనవమి పండుగల సమయంలో తయారు చేసిన డిజైన్లను అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పిస్తామని, కుట్టు శిక్షణ నేర్చుకున్న యువతులకు హైదరాబాద్ పంపించి బొంబాయి, పూణే రాష్ట్రాల నుండి వచ్చిన ఫ్యాషన్ డిజైనర్ తో మమేకం చేసి కొత్త కొత్త డిజైన్లు తయారు చేసే విధంగా శిక్షణలు ఇప్పించి హైదరాబాదులోని శిల్పారామంలో ప్రత్యేకంగా మీరు తయారు చేసిన బట్టల డిజైన్లను అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తానని అన్నారు. ఉత్సాహవంతులైన మహిళలకు మీ గ్రామంలోని అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలల పక్కన కుట్టుమిషన్లకు సంబంధించిన వర్క్ షెడ్డు ఈజీఎస్ ద్వారా కట్టించుకొని ఇటు పిల్లల ఆలనా పాలన, మీ బట్టలు కుట్టుకునే వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు క్లస్టర్ వారిగా గ్రూప్స్ తయారు చేయించి మూడు క్లస్టర్లకు కలిపి ఎంబ్రాయిడరీ కి సంబంధించిన పెద్ద మిషన్ ఇప్పించడానికి కృషి చేస్తానని మహిళలందరూ ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తీసుకొని నిష్ణాతులు కావాలని అన్నారు. అనంతరం పిఎంఆర్సి కార్యాలయం సందర్శించి కార్యాలయంలో గిరిజనులకు సంబంధించిన అన్ని రకాల సంక్షేమ పథకాల పెయింటింగ్ డిజైనింగ్ వేయించాలని, ముఖ్యంగా గిరిజనులకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలు పోడు భూములకు సంబంధించిన జాబితా, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణలు ఇప్పించే జాబితా మరియు గిరిజనులకు అన్ని విధాల ఉపయోగపడే అన్ని జాబితాలు రూపొందించి ప్రదర్శించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, శానిటేషన్ పనులు, టాయిలెట్స్ బాత్రూమ్స్, డ్రైనేజీ సమస్యలు లేకుండా పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ని సంప్రదించి ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎటువంటి కల్తీ లేని ఆర్గానిక్ తినుబండారాలు తయారు చేసి మ్యూజియం మరియు దేవస్థానం కు వచ్చే భక్తులకు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు తయారీ కొరకు కొనుగోలు చేసే ముడి సరుకుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ బిస్కెట్లకు అవసరమయ్యే రాగులు, సజ్జలు, నెయ్యి ఇతర వస్తువులు బయట నుండి కాకుండా మన పంట పొలాలలో రాగులు సజ్జలు పండించుకోవాలని, నెయ్యిని మాత్రం మన గ్రామాలలోనే పశుసంపద ఎక్కువగా ఉన్నందున స్వచ్ఛమైన నెయ్యిని కొనుగోలు చేసుకోవాలని మహిళలకు సూచించారు. అలాగే మిల్లెట్ బిస్కెట్లకు సంబంధించిన బ్రాండింగ్ స్టిక్కర్లు సెలెక్ట్ చేసి ఐటిడిఏకు మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం మిల్లెట్ బిస్కెట్ తయారీ గ్రూప్ మహిళలు ప్రపంచమంతట భద్రాచలం ఐటిడిఏ తరపున మిల్లెట్ బిస్కెట్ల తయారీకి సంబంధించిన అంశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా పిఓ ఛాంబర్‌లో ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ లకు మిల్లెట్ బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏసీఎంవో రమేష్, టి ఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగ వేణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి నివాళులర్పించిన ఐఎన్‌టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా ఐఎన్ టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదివారం పలువురికి నివాళులర్పించారు. ఈ క్రమంలో జెవిఆర్ ఓసీలో విధులు నిర్వహిస్తున్నరుద్రంపూర్ గ్రామ నివాసి నిమ్మల రాంచందర్ గత కొన్ని నెలల క్రితం రోడ్ ఆక్సిడెంట్‌కు గురై కోమాలోకి వెళ్లారు. హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. పాల్వంచ లోని పాండురంగాపురంలో రాంచందర్ కూతురు ఇంటికి అయన మృత దేహాన్ని ఉంచడం జరిగినది. ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, వారి మిత్ర బృందం తో రాంచందర్ పార్ధివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రామవరంలోని పంజాబ్ గడ్డ నివాసి జెవిఆర్ ఓసీలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న రవీందర్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. పంజాబ్ గడ్డ లోని వారి నివాసానికి వెళ్లి రవీందర్ పార్ధివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళు లర్పించిన వారిలో ఎస్ కె గౌస్,చిలక రాజయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య,సీతారామ రాజు, నాగేశ్వరావు, రాజేశ్వర్ రావు, కీర్తి కుమార్, నక్కడపు విజయ్, మోతుకు రాజేశ్వర్ రావు,మోహన్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు



**సహాయం కొరకు 100,1930 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సూచన**

**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) –** సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనదారులు,మండల ప్రజలకు సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమ్,బెట్టింగ్ యాప్‌లు జరిగే ఆర్థిక దోపిడీని ప్రజలకు వివరించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ లకు ప్రజలు తమ వ్యక్తిగత వివరాలను వెల్లడించవద్దని సూచించారు. సైబర్ దోపిడీకి గురయ్యామని ప్రజలు గుర్తిస్తే వెంటనే 100, 1930 హెల్ప్ లైన్ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. అలాగే వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని,ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా హెల్మెట్ ధరించి నియంత్రణ వేగంతో వాహనాలు నడపాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని,నియంత్రణ వేగంతో వాహనాలను నడపడం వల్ల సురక్షితంగా తమ గమ్య స్థానాలను చేరుకోవచ్చన్నారు. ఆన్లైన్ గేమ్ యాప్‌లను ఉపయోగించవద్దని, వాటి ద్వారా ప్రజలు తమ ఖాతాల్లో నగదు కోల్పోయే ప్రమాదం ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు శ్రీనివాసరెడ్డి, కృష్ణ, కానిస్టేబుల్ లు వెంకట్, రామకృష్ణ పాల్గొన్నారు.



# విద్యుత్ మోటార్ల కరెంటు షాక్‌తో మా కుమారుడు మృతి

**న్యాయం చేయాలని కలెక్టర్ కు తల్లిదండ్రుల వినతి**



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని అశోక్ నగర్ వద్ద గల ముర్రేడు వాగులో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ల కరెంటు షాక్ తో తమ కుమారుడు సోమశేఖర్ మరణించాడని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరారు. మేడి.హరి, ప్రశాంతిల కుమారుడు మేడి సోమశేఖర్ గత నెల 19 న ఈతకు వెళ్లి కరెంటు షాక్ తగిలి మరణించాడు. తమకు న్యాయం చేయమని కలెక్టర్ కి మొర పెట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మోర్రేడువాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చడం వలన విద్యుత్ మోటార్ల షార్ట్ సర్క్యూట్ వలన కరెంట్ షాక్ తగిలి తమ కుమారుడు మృతి చెందాడని న్యూ గొల్లగూడెంకు చెందిన మేడి. హరి తెలియజేసాడు. కానీ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు సరియైన విచారణ జరపకుండా కుమారునికి ఈత వచ్చినప్పటికీ ఈత రాక నీళ్లు మింగి చనిపోయాడని ధ్రువీకరించి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎవరైతే వాగులో విద్యుత్ మోటార్లు అమర్చారు వారిపై కేసు నమోదు చేయకుండా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసు రీఎంక్వయిరీ జరిపి తమ కుమారుడి మరణానికి కారణమైన వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చినటువంటి వారిపై హత్యానేరం కేసు నమోదు చేయాలని, కేసు సరియైన దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యం వహించినటువంటి లక్ష్మీదేవి పల్లి పోలీస్ వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు.





# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**-నిరుపేద వైశ్యులను ఆదుకుంటాం:జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు**

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



వైరా ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆర్యవైశ్య మండల సభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ సభా అధ్యక్షత నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు ఘనంగాసన్మానించారుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులువనమావేణుగోపాలరావుఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రథమ ఉపాధ్యక్షులుఅభినందించారు ఈ సందర్భంగా పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరు ఏక్యంగా ఉండి పోటీచేసి మన ఆర్యవైశ్యులుఏ పార్టీ నుండి పోటీ చేసిన పార్టీలకతీతంగా మన సభ్యుల గెలుపు కోసం కృషి చేయాలి అలాగే ఎవరైనా పేద ఆర్యవైశ్యులు ఉన్నట్లయితే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తమ ప్రసంగంలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి రాపట్టణ అధ్యక్షుడు ధారావెంకటకృష్ణమహిళామండలాధ్యక్షురాలు బొగ్గవరపు సునీత ఆర్యవైశ్య సంఘం నాయుకులు వారి వెంకటేశ్వరరావు,మిట్టపల్లి సత్యం బాబు, నూకల ప్రసాదరావువెంకట సుబ్బారావు, చక్రధరరావు, మిట్టపల్లి వెంకటరమణ,గజ్జల కృష్ణమూర్తి, సముద్రాల మురలీకృష్ణ, కొల్లా రాంబాబు, చల్లా వెంకటరమణ, జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, తెల్లాకుల సందీప్, విజయ్ కుమార్, యంద్రపూడి శివశంకర్, ఆర్యవైశ్య యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరి నాథ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు వెంకట సుజిత్ , శ్రీధర్, కిషోర్, శివకృష్ణ, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, రోజా, అన్నపూర్ణ, మాణిక్యమ్మ, మణి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మరలా దేశంలో అధికారం కోసమే బిజెపి దైవ జపం

**-మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి**

**-సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాటమే మార్గం**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మరలా దేశం లో అధికారం కోసమే బిజెపి రామ జపం,దైవ జపం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేవుని మాటున ప్రజలను వంచిస్తూ మతం పేర ప్రజలను చీల్చే ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపికి అధికార యావ తప్ప దేశభక్తి అసలే లేదని కూనంనేని స్పష్టం చేశారు. సిపిఐ నేలకొండపల్లి మండల 17వ మహాసభ ఆదివారం మండల పరిధిలోని ముటాపురం గ్రామంలో జరిగింది. సీతారాములు,అశోక్, తాళ్లూరి శ్రీమతి -అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభలో కూనంనేని మాట్లాడుతూ...దేశం కోసం బిజెపి ఏమి చేసిందో చెప్పాలన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత బిజెపి పాత్ర శూన్యమన్నారు. 2002 వరకు జాతీయ జెండాను గౌరవించని బిజెపి దేశం గురించి మాట్లాడటం అక్షేపనీయమన్నారు. దేశం కోసం పేదల అభ్యున్నతి కోసం సంక్షేమం, హక్కుల కోసం పోరాడింది. కమ్యూనిస్టులేనని త్యాగాల చరిత్ర కమ్యూనిస్టుల స్వంతమన్నారు మోడీ రైతు, కార్మిక వ్యతిరేకి అని కార్పొరేట్ల కోసమే మోడీ ప్రధానిగా పని చేస్తున్నారని కూనంనేని తెలిపారు. మోడీ పాలనలో దేశం ఆర్థికంగా బలపడుతుందన్న ప్రచారం శుద్ధ తప్పు అని, దేశ ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో పాటు పేదరికం పెరిగిపోతుందని, రోజుకు రూ. 30లు సంపాదిస్తే పేదరికం లేనట్లా అని -ఆయన ప్రశ్నించారు. దేశ సంపద కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఇది దేశ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమన్నారు.రాష్ట్రాన్ని పాలించిన గత పాలకులు అప్పులు చేశారని అందువలన అభివృద్ధి,సంక్షేమం ఆశించిన స్థాయిలో జరగదని అనడం సరికాదని కూనంనేని తెలిపారు.సంపద సృష్టికి కొత్త మార్గాలను అన్వేషించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

అధికారానికి ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. మావోయిస్టులను హతమార్చడం రాజ్య హింస అని దీనిని అమిత్ లాంటి నేతలు ప్రోత్సహించడం అమానుష మన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని కూనంనేని పిలుపునిచ్చారు.ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని అందరం ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.డిసెంబర్ 26న ఖమ్మం లో సిపిఐ శత వసంతల ముగింపు సందర్భంగా ఐదు లక్షల మందితో చారిత్రిక సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిద్దినేని కర్ణకుమార్, కర్నాటి భానుప్రసాద్ తదితరులు ప్రసంగించగా అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి,తోట రామాంజనేయులు. మారిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్తీయా శ్రీను,రాంకోటి తదితరులు పాల్గొన్నారు. మల్లెబోయిన ఉపేందర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా తేరాల సాధన గౌడ్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా తేరాల సాధన గౌడ్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గిల కత్తుల రమేష్ గౌడ్ , జాతీయ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్,రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దిలీప్ కుమార్ గౌడ్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వినయ్ కుమార్ గౌడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గిల కత్తుల నాగమణి గౌడ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నవ్యశ్రీ గౌడ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు కనకమహాలక్ష్మి గౌడ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆండాలు గౌడ్ రామన్నపేట మండల అధ్యక్షులు హరిబాబు గౌడ్రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు రాములు గౌడ్ మహబూబాబాద్ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు నరేష్ గౌడ్ సంఘం నాయకులు గోపి గౌడ్ , ఖమ్మం జిల్లా రచయితలు పోతగాని సత్యనారాయణ , విద్యాసాగర్ , భానుచందర్,ప్రముఖ కళాకారుడు మోదుగు గోవింద్, మాధాపురం గౌడ సంఘం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల 17వ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా మారిసెట్టి ఎన్నిక

**- సహాయ కార్యదర్శులుగా ఎన్నికైన**

**- మల్లెబోయిన ఉపేందర్,మాలోత్ అయోధ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని మోటాపురం గ్రామంలో జరిగిన 17వ సిపిఐ మండల మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా మల్లెబోయిన ఉపేందర్ మాలోతు అయోధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శిగా ఎన్నికైన మారిశెట్టి మాట్లాడుతూ... నాయకులు ప్రజల సహకారంతో సిపిఐ పార్టీని పలు గ్రామాల్లో బలోపేతం చేస్తామని అన్నారు. రాబోయే కాలంలో మండలంలో సిపిఐ పార్టీ ఉన్నతమైన స్థానంలో నడిపించే ఒదుకు ప్రయత్నిస్తామని అన్నారు. నాయకుల,మండల కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో ముందుకు కొనసాగిస్తానని వెల్లడించారు.పార్టీ ప్రతిష్ట కోసం శ్రమిస్తానని చెప్పారు.మండల కార్యదర్శిగా ఎన్నిక చేసిన నాయకులకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.

# గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో గెజిటెట్ ఉద్యోగులకు ప్లాట్ ల నిర్మాణం

**-తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ తీర్మానం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టి.జీ. ఓ భవనం నందు జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో సొసైటీ కి చిందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలిపోయిన పనినీ ఏ విధంగా చేయాలి హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 ఎస్ ఎఫ్.టి తో 2008 ఫ్లాట్స్ మరియు 1450 ఎస్.ఎఫ్.టితో 288 ఫ్లాట్స్ ఉన్నాయనీ ,ఇప్పటివరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగిందనీ తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్ చేయాలని, అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారనీ 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమౌంటు తీసుకోవడం జరుగుతుందన్నారు. తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసి కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్లింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ మహేష్ బాబు సుధారాణి డాక్టర్ సంజయ్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ గంగవరపు బాలకృష్ణ జెడ్ జయపాల్ అన్నలకు ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానంచేశారు.

# అమ్మ లా గోరుముద్దలు పెట్టిన ఎమ్మెల్యే మట్టా...

– కాంట్రాక్టర్ లు ఆహారం విషయం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దు అని వార్నింగ్.

– మైనారిటీ గురుకుల పాఠశాల లో మధ్యాహ్న భోజనం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివారం నాడు సత్తుపల్లి పట్టణం లో మైనారిటీ గురుకుల పాఠశాల లో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు కలిసి మధ్యాహ్న భోజనం ను మరియు నిత్యావసర సరుకులను స్వయంగా పరిశీలించినారు. అంతేకాకుండా విద్యార్థుల తో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, పాఠశాల విద్యా, భోజనం మరియు హాస్టల్ వసతి గురించి పాఠశాల చిన్నారులను నేరుగా అడిగి తెలుసుకొని మధ్యాహ్నం భోజనం పాఠశాల విద్యార్థులతో చేస్తూ, విద్యార్థులకు అమ్మ లా గోరుముద్దలు అందించినారు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ .వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి మరియు ఇతర రాష్ట్ర మంత్రివర్యులు ఆధ్వర్యంలో డైట్ చార్జీలు పెంచటం వలన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన మంచి చక్కని రుచికరమైన భోజనం , చదువు , హాస్టల్ వసతి అందుతుంది అని ఇదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గం అన్ని గురుకుల పాఠశాల లు, పాఠశాల లు , ఎస్ సి, ఎస్ టి,బీసీ హాస్టల్స్ పరిశీలించటం జరుగుతుంది అని తెలిపారు.కాంట్రాక్టర్ లు ఆహాˇం విషయం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దు అని వారికి గట్టిగా ఆదేశం ఇచ్చినారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, సీనియర్ నాయకులు కమల్ పాషా, మాజీ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలి

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పీడితే ప్రజల ఆశాజ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ ఎందరో అమరవీరుల త్యాగం నిర్మించుకున్న పార్టీ సిపిఐ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుంది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ దేశ స్వతంత్రానికి ముందే పుట్టి దేశంలో సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించి నాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు .సిపిఐ సత్తుపల్లి పట్టణ ఐదవ మహాసభ పాలకుర్తి వీరయ్య కాగిత వెంకటేశ్వర్లు మహాదేవ లక్ష్మి ల అధ్యక్షతన తాపీ వర్కర్స్ బిల్డింగులు జరిగింది . ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రంలో అనేక మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని స్వతంత్ర ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు ఈ దేశ రాజ్యాంగాన్ని దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు సాగిస్తున్నారని ప్రజల మధ్య కుల మతాల చిచ్చుపెట్టి కేశన్న విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు . తెలంగాణలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా 4500 మంది కమ్యూనిస్టు ప్రాణాలర్పించి నైజామును గద్దించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉంది అని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ అని ఈ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు . దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ హక్కుల కోసం అడిగిన వారిని జైల్లో వేస్తూ భారత రాజ్యాంగానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో అప్రకటిత ఎమర్జెన్సీని నడిపిస్తుందని ఆయన విమర్శించారు . జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనని అనేక హక్కులు చట్టాలు పోరాడి సాధించుకున్నవి . మోడీ ప్రభుత్వం వచ్చాక 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతుందని కార్మిక వర్గం ఐక్యంగా జులై 9 వ తారీకు జరిగే సమ్మెలో పాల్గొని నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు . ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో సిపిఐ ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో సమస్యల పరిష్కరించాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం హమాలీ ఆటో మధ్యాహ్నం భోజన కార్మికులు అంగనవాడి ఆశ ఇంకా అనేక రంగాల్లో విస్తరించి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మిక వర్గ రక్షణ కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని ఈ ప్రాంతంలో సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు సింగరేణి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ సిపిఐ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె రంజాన్ బి సి సిపిఐ వేంసూరు మండల కార్యదర్శి రామలక్ష్మి కాగిత వెంకటేశ్వర్లు మోతిలాల్ కోలేటి వెంకటేశ్వర్లు పిల్లి భాస్కర్ దానియేలు రాజు పూజ సీత రామారావు ఎస్.కె రహమతుల్లా ఏఐవైఎఫ్ సత్తుపల్లి సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే హమీద్ బి అజయ్ వేంసూర్ మండల సహాయ కార్యదర్శి కిన్నెర మారయ్య ఎర్ర జల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్

– సత్తుపల్లి జామే మసీద్ కమిటీ ఆధ్వర్యంలో

– రిబ్బన్ కట్ చేసే ప్రార్థించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివారం నాడు సత్తుపల్లి జామే మసీద్ కమిటీ వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి మసీద్ లో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించినారు.వారు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ ప్రజలు కొరకు వారి ఆరోగ్య సంరక్షణ కోరుతూ ఇంతటి గొప్ప హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు సత్తుపల్లి జామే మసీద్ కమిటీ వారికి , ఈ హెల్త్ క్యాంపులో పాల్గొన్న ప్రముఖ డాక్టర్లకు పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే దంపతులు జామి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో రోగులకు స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజల ఆరోగ్య సంరక్షణార్థం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించే ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యేగా ,తోటి డాక్టర్లుగా , కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. అనంతరం రోగులకు మరియు ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డాక్టర్స్ అశోక్ కుమార్ , డాక్టర్ షేక్ మౌలాలి , డాక్టర్ వనమా లక్ష్మణ్ సాయి ,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సొసైటీ చైర్మన్ చల్లగుల్ల కృష్ణయ్య, సీనియర్ నాయకులు కమల్ పాషా, మాజీ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి,సత్తుపల్లి జామే మసీద్ కమిటీ వారు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలయ దర్శనాలకు ప్రత్యేక బస్సులను ప్రారంభించిన ఆర్.టి.సి

## ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం రిజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశం ప్రకారం యాదగిరి లక్ష్మీనరసింహ స్వామివారి స్వర్ణగిరి వేకటేశ్వర ఆలయ దర్శనం ప్రత్యేక బస్సును ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు.భక్తుల కోరిక మేరకు ప్రతి ఆదివారం ఉదయం యాదగిరి గుట్ట కు బస్ నడపబడును అలానే ప్రసిద్ధి గాంచిన కోరిన కోర్కెలను తీర్చే ఏడు వారాల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం, దేవతలు కట్టించిన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ద్రాక్షారామం 12 వ శక్తిపీఠమైన అమ్మవారి ని దర్శనం చేసుకుని వెంటనే అక్కడనుండి బయలుదేరి ద్వారకా తిరుమల దర్శనం చేపించి ఖమ్మం లో దించడం జరుగుతుందన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ఖమ్మం నుండి జూలై నెల 8 వ తేదీన సాయంత్రం 7 గంటలకు అరుణాచలం బస్ ని ఏర్పాటు చేయడం జరిగిందనీ ప్రయాణికులు ఆన్లైన్ లో టికెట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించాము మరిన్ని వివరాలు కు 913644666 ,7382858084 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు...

## -విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**

ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయి.కాగా ఈ రోజు జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ మరియు తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మణిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించు తాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గతః పది రోజులుగా పి ఎస్ ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్ రెడ్డి అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు .ప్రద్యుమ్న చారి,కొంపల్లి.మహేష్,మద్ది.కిషోర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గార్ల.శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ.మహేష్,నవీన్,సతీష్ తదితర పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి కృషి చేస్తా

## -సేవా సమితి కళ్యాణమండప నూతన అధ్యక్షుడు కట్టా

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**





కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని సేవా సమితి కళ్యాణ మండప నూతన అధ్యక్షుడు కట్టా కృష్ణార్జునరావు అన్నాడు. వివరాలు లోకి వెళితే వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మ జన సేవా సమితి సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య సమన్వయకర్తలుగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కమ్మ జనసేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు,ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్,మందాడపు మధుసూదన్రావు లు వ్యవహరించారు.ఈ సమన్వయకర్తల సమన్వయంతో నియోజకవర్గ కేంద్ర కమ్మ జనసేవ సమితి కళ్యాణమండపానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.వైరా నియోజకవర్గ కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు,ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా చింత నిప్పు రాంబాబు,జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్,కోశాధికా ఏనుగు హనుమంతురావు, గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా రామనేని రామస్వామి, చింతనిప్పు వెంకటయ్య,దామా వీరయ్యలను సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వం˘రావు మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అనంతరం నూతన అధ్యక్షుడు కట్టా కృష్ణ అర్జున్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, కమ్మజన సేవా సమితి కళ్యాణ మండప అభివృద్ధికి కృషి చేస్తానని అన్నాడు.ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నిర్వాహకులు,కమ్మ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా 320 ఈ మార్కెటింగ్ కోఆర్డినేటర్‌గా లగడపాటి ప్రభాకర్ రావు

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**

వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎం జె ఎఫ్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావును జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ నియమితులయ్యారు ఆదివారం నల్లగొండ జరిగిన ప్రిమిలరీ క్యాబినెట్ మీటింగ్ జిల్లా 320 ఈ గవర్నర్ ఎలెక్ట్ లయన్ పి ఎం జె ఎఫ్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తదనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా లగడపాటి ప్రభాకర్ రావు మరో ఇద్దరు సభ్యులతో నియమితులయ్యారు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని క్లబ్బులను సమన్వయం పరుస్తూ క్లబ్బు సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేపట్టి విధంగా తద్వారా క్లబ్బుల సేవా కార్యక్రమాలను సమాజంలో ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా చేస్తానని క్లబ్బు లో అధ్యక్షులు చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని జిల్లా నాయకత్వంతో సమన్వయ పరుస్తూ వారి చేసిన సేవా కార్యక్రమాలను వివరిస్తూ సమన్వయ పరచడమే మార్కెటింగ్ అధ్యక్షులుగా ముఖ్య ఉద్దేశమని లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు జిల్లా మార్కెటింగ్ సభ్యులుగా దేవరకొండ క్లబ్ కు చెందిన రాజేష్ మరియు దమ్మపేట క్లబ్ కు చెందిన దారా యుగేందర్రావును నియమించినట్లు ప్రభాకర్ రావు తెలిపారు వైరా లయన్స్ క్లబ్ నుండి జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ గా నియమితులైన లగడపాటి ప్రభాకర్ రావు ను పలువురు అభినందనలు తెలిపారు అభినందనలు తెలిపిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు రీజియన్




చైర్మన్ చలువాది నగేష్(డి) జోన్ చైర్మన్లు పెనుగొండ ఉపేందర్ రావు ఉంద్రు వరలక్ష్మి జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు(డి) జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావుడాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ సెక్రటరీ అబ్బూర్ రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ క్లబ్ సభ్యులు చెరుకూరి శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి సత్యంబాబు షేక్ లాల అహ్మద్ కన్యధారి హనుమాయమ్మ కొల్లా రాంబాబు కట్ల సురేష్ రంగా సత్యనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ సూతకాని జైపాల్ మిట్టపల్లి నాగి పోలా శ్రీనివాసరావు వై మోహన్ రెడ్డి శీలం పిచ్చిరెడ్డి మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) మిట్టపల్లి రాఘవరావు వజ్జి నేపల్లి చక్రవర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# భయంతోనే బిఆర్ఎస్ మీడియాపై దాడులు

## -వీరంశెట్టి సీతారాములు



**వైరా సూర్య మేజర్ న్యూస్ః**

బిఆర్ఎస్ పార్టీ భయంతోనే మీడియాపై దాడులు చేస్తుందని వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు అన్నారు. మహా న్యూస్ టీవీ ఛానల్ ఆఫీస్ పై దాడి చేయటాన్ని ఆయన ఆదివారం ఖండి ంచారు. ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ మహా టీవీ న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి చేయడం చాలా హేయ మైనా చర్య అని సమాజంలోని సమస్యలను వాస్తవాలను నిజాలను ప్రజలకు నిర్భయంగా చెప్పే మీడియాపై దాడి చేయడం సమంజసం కాదని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వీరంశెట్టి సీతారాములు అన్నారు

# రెండు లారీలు' 'ఢీ" తృటిలో తప్పిన ప్రమాదం

**వైరా సూర్య మేజర్ న్యూస్ః**





వైరా మండలం సోమ వరం గ్రామం సమీపంలో రెండు లారీలు ఢీకొని ముందున్న లారీ ప్రమాద వశాత్తు అదుపుతప్పి వైరా రిజర్వాయర్ ప్రధాన కాలువ లోకీ దూసుకుపోయింది ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలు అయ్యాయి దీంతో త్రుటిలో ప్రమాదం తప్పిందని ఊపిరిపిల్చుకున్నారు రాజమండ్రి నుంచి జగ్గయ్యపేట వెళ్తున్న రెండు లారీలు సోమవరం గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయం రిజర్వాయర్ ప్రధాన కాలువ సమీపంలో ప్రమాదవశాత్తు ఒకదాని వెనుక మరో లారీ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు ముందున్న లారీ కాలువలోకి దూసుకుపోయింది ప్రమాదంలో లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.

# చరవాణి ద్వారా ఘన నివాళిం

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 29 :**



మండల పరిధి రాళ్లబంజరు లక్ష్మీపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పలగాని శ్రీరంగం మాతృమూర్తి నాగేశ్వరమ్మ(70) మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య చరవాణి ద్వారా నాగేశ్వరమ్మ మృతి బాధాకరమని అందులో భాగంగా నాగేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ శ్రీరంగము ను ఓదార్చారు ఆమే అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు అంతే కాకుండా మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రీ రంగం కు ప్రగడ సంతాపం సానుభూతిని తెలియజేశారు.

# కేటీఆర్ పై అసత్య ప్రచారాన్ని ఖండించిన లకావత్ గిరిబాబు

**-ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతున్న నేతలపైనే అవాస్తవాలు, -రేటింగ్ కోసమే టీవీ ఛానెల్ లో వార్త కథనాలు**

**-నేతలపై అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్న బిఆర్ఎస్ నేత**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పై ఓ టీవీ ఛానల్ చేస్తున్న అసత్య ప్రచారాన్ని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తీవ్రంగా ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, కేటీఆర్ లపై దురుద్దేశపూర్వకంగా అసత్య వార్తలు ప్రసారం చేసిన టీవీ చానెల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గిరిబాబు డిమాండ్ చేసారు. కేటీఆర్‌పై జర్నలిజం ముసుగులో రేటింగ్ కోసం ఓ టీవీ యాజమాన్యం విషం చిమ్ముతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తప్పుడు కథనాలను గత కొన్ని రోజులుగా టీవీ ఛానెల్ లొ ప్రసారం చేస్తున్నదని గిరిబాబు ఆరోపించారు. ఒక మీడియా ఛానల్ యాజమాన్యం నిసిగ్గుగా నిచ్ఛ స్థాయికి దిగజారి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పై అసభ్యకరమైన, అభ్యంతరకరమై విష ప్రసారం చేస్తుందని విమర్శించారు. టీవీ ఛానెల్ ముసుగులో అవాస్తవాలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. జరుగుతున్న వ్యవహారాన్ని గమనిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని గిరిబాబు అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలేదని ప్రశ్నిస్తున్న పార్టీ నేతలపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. కేటీఆర్ పై టీవీ ఛానల్ చేస్తున్న అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని లకావత్ గిరిబాబు పేర్కొన్నారు.

# ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందివ్వాలి

**-బి.రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్న టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించకుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళు అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి పై పీడీ యాక్ట్ అమలు

**: పోలీస్ కమిషనర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి 35సం,, పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

# కార్మిక మంత్రి గడ్డం వినోద్‌ను కలిసిన సిలి వేరి ఉమా శంకర్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర నూతన కార్మిక ఉపాధి హామీ మంత్రి గడ్డం వినోద్ ను ఇల్లందు సోషల్ వర్కర్ సిలివేరి ఉమాశంకర్ హైదరాబాదు లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కార్మిక సమస్యలతో పాటు ఉపాధి పథకాలను కూడా వేగవంతం చేస్తారని ఆకాంక్షించారు.

# సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా భాస శ్రీనివాస్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక 24 ఇంక్లైన్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన సిపిఐ ఇల్లందు పట్టణ 18వ మహాసభలో ఇల్లందు పట్టణ కార్యదర్శిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాస శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా జరిగిన పట్టణ కార్యదర్శి ఎన్నికను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కార్యదర్శి భాస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యదర్శి బాధ్యతలతో పాటు పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# ఆరికాయలపాడులో త్రాగునీటి సమస్య



ఏన్కూర్, సూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆరి కాయలపాడు గ్రామం లో త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ ట్యాంకు నుంచి వస్తున్న త్రాగునీరు బీసీ కాలనీ వాసులకు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో ఉన్న చేతి పంపులు కూడా పనిచేయడం లేదు. గతంలో ప్రజలంతా చేతిపంపుల పైనే ఆధారపడేవారు. మిషన్ భగీరథ ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటి నుంచి చేతిపంపులను పట్టించుకోకపోవడంతో అవి కాస్త మూలనపడ్డాయి. దీంతో ఒకవైపు మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందకపోవటం, మరోవైపు చేతిపంపులు పనిచేయకపోవడంతో గ్రామస్తులు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.

# ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడిని అరికట్టాలి

**-పుస్తకాలు, యూనిఫార్మ్ ఇతర వస్తువులను అమ్ముతున్న పాఠశాలను గుర్తింపును రద్దు చేయాలి**

**– సేవాలాల్ రాష్ట్ర విద్యార్థి సేన ఆర్గనైజర్ ఇస్లావత్ చందు నాయక్.**



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు విచ్చలు విడిగా ఫీజులను వసూలు చేస్తున్నాయని సేవాలాల్ రాష్ట్ర విద్యార్థి సేవ ఆర్గనైజర్ ఇస్లావత్ చందు నాయక్ అన్నారు. ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ ఎల్కేజీ యూకేజీ చదివే విద్యార్థులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని అదే కాకుండా పుస్తకాలు పేరిట యూనిఫామ్ పేరిట వేల రూపాయల్లో తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారని తక్షణమే విద్యాశాఖ అధికారి తనిఖీలు నిర్వహించి ఈ యొక్క పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక సదుపాయాలు కనిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన విద్యా సంవత్సరం నెల గడబోతున్న సమయంలో ప్రభుత్వ కళాశాలలో బాత్రూం సౌకర్యం లైబ్రరీ సౌకర్యం కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో పరిమిషన్ లేని విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వ అధికారులు ఆ స్కూల్లో యొక్క రద్దును చేయలేకపోతున్నారు. దానికి ప్రభుత్వం గుర్తించి ఆ జిల్లాల్లో ప్రైవేట్ స్కూళ్లలో రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ పై అవగాహన

**- మధిర మున్సిపాలిటీలో పారిశుద్ధ్య అభివృద్ధి కోసం 128 కోట్ల నిధులతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ**
**-పట్టణ రహదారులన్నీ చిన్నభిన్నమై రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజల ఆగ్రహం**
**-అభివృద్ధి జరగాలంటే కొన్ని ఇబ్బందులు తప్పవన్న అధికారులు**
**-అవగాహన సదస్సులో పాల్గొన్న డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క**

**మధిర సూర్య మేజర్ న్యూస్**





మధిర మున్సిపాలిటీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజల ఎదురుచూస్తున్న అండర్ డ్రైనేజీ వ్యవస్థ కల సహకారం చేసుకోవడానికి తెలంగాణ డిప్యూటీ సీఎం మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చోరవతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి 128 కోట్ల రూపాయలను విడుదల చేసిన విషయం పట్టణ ప్రజలందరికీ వితమే. ఈ అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే పట్టణంలోని అన్ని ప్రాంతాలలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిమిత్తం రోడ్లకు మధ్య భాగంలో త్రవ్వకాల జరపటం, జరిపిన త్రవ్వకాలలో పైపులైన్ ఏర్పాటుచేసి మధ్య మధ్యలో చాంబర్లు మ్యాన్ హెూల్స్ ఏర్పాటు చేసి తొలితిగతిన పూర్తి చేయాలన్న అధికారుల ఆలోచనకు వర్షుడి సాకారం అందక వర్షాలు కురవడం వల్ల రహదారులను వెంట ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక అండర్ డ్రైనేజ్ కొరకు ఉపయోగించే పైపు లైన్ పై స్థానిక ప్రజల భిన్న అభిప్రాయాలను తీర్చడానికి ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సంబంధిత అధికారులతో పాటు డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క హాజరై అండర్ డ్రైనేజీ వ్యవస్థ పై ప్రజలలో ఉన్న అపోహలకు నివృతి కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డీఈ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అండర్ డ్రైనేజీ వ్యవస్థ అంటే మురికినీరు మరియు వర్షపు నీటిని నిర్వహించడానికి భూగర్భంలో ఏర్పాటు చేసిన వ్యవస్థ అని మురికివాడలు, వీధులు మరియు ఇతర ప్రాంతాల నుండి అదనపు నీటిని తొలగించి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి మరియు నీటి సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుందని అండర్ డ్రైనేజీ వ్యవస్థమురికినీటిని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తరలించడానికి ఉపయోగిస్తారని సైడ్ డ్రైనేజీలను వర్షపు నీటిని సేకరించి, బయటకు పంపడానికి ఉపయోగిస్తార నిమ్యాన్హెూల్స్



లను పైపులను శుభ్రం చేయడానికి మరియు మరమ్మత్తు చేయడానికి ఉపయోగిస్తాం ౕని.పంపింగ్ స్టేషన్లు ను నీటిని ఎత్తు ప్రదేశాలకు పంపడానికి ఉపయో గిస్తారని డి ఈ నరేష్ రెడ్డి ఆవాహన కల్పించారు.నందిని విక్రమార్క మల్లు మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసం జరుగుతున్న ప్రయత్నంలో చిన్న చిన్న ఆటంకాలు రావడం సహజమని అలాంటి ఆటంకాలు కూడా లేకుండా అండర్ డ్రైనేజీ వ్యవస్థ వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగురాదని అధికారులు ఆదేశించారు .తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో చిన్నచిన్న ఆటంకాలు ఎదురవడం సహజమని పట్టణ ప్రజల పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ అవగాహన సదస్సు లో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోనాదని కుమార్ మునుగోటి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పాపినేని రామ నరసయ్య ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

మున్సిపాలిటీ నుంచి ట్రెడ్ లైసెన్స్ గురించి తాను ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ప్రకటించారు.ఖమ్మం జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారవేత్తలకు 9346423925 నెంబర్ నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేసినట్లుగా ఫేక్ ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్స్ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని, ప్రజలు వ్యాపారులు ఎవరు ఎటువంటి ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ ద్వారా బిల్లుల సేకరణ జరగదని అన్నారు.ఫేక్ కాల్స్ నమ్మి ఎవరు డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఇటువంటి ఫోన్ కాల్స్ పై ఇప్పటికే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు నమోదు చేశామని,ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అనుదీప్ పేరుతో పైన తెలిపిన నెంబర్ నుండి వచ్చే కాల్స్ కు స్పందించవద్దని తెలియపరచడమైనది. కొందరు సైబర్ నేరగాళ్లు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు, మిమ్ములను డబ్బులు కానీ వ్యక్తిగత సమాచారం కానీ ఓటీపీలు కానీ అడిగిన ఎలాంటి వివరాలు ఇవ్వవద్దని ఖమ్మం కార్పొరేషన్ తరపున తెలియపరచుచున్నాము ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 29 :**

మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన కరుకుల నరసింహారావు కరుకుల సత్యం అనే వీరి ఇరువురి వద్ద సుమారుగా 12 క్వింటాల రేషన్ బియ్యాన్ని తెల్లవారు జామున సమాచారం మేరకు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు అనంతరం అట్టి బియ్యన్ని సివిల్ సప్లై డీ టీ కి అప్పగించారని పోలీసులు తెలిపారు ఇట్టి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతీ గ్రామ పంచాయతీలో బీసీ కమిటీలను త్వరితగతిన వేయాలి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు**

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 29 :**



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పటిష్ఠమైన బీసీ కమటీలను ఏర్పాటు చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం నాడు పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బయ్యారపు నరేందర్ నివాసంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించరు ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని పాల్గొన్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీ ల జపమే చేశాయని ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా బీసిలకు అన్ని రంగాలలో 42%రిజర్వేషన్ అమలు చేయాలని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతువుంటే ఈ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ మీనహ ఒక్క రాజకీయ పార్టీ కూడా నోరు విప్పక పోవటం శోచనీయమని అన్నారుఇస్తాను అన్న పార్టీ తీర్మానం చేసి చేతులు దులుపుకుంటే ఇవ్వాల్సినటువంటి బీజేపీ పార్టీ నిశ్శబ్దం గా చూస్తూ ఉందని నిజంగా బీజేపీ పార్టీ నాయకులకి దమ్ము ధైర్యం ఉంటే తీర్మానం చేసిన పార్టీ పై అవక్కులు చావక్కులు పేలటం కాకుండా కేంద్రం పై వత్తిడి తెచ్చి బిల్లు ని అమోదించే విధంగా చేయాలని డిమాండ్ చేశారు ఈ రాష్టంలో బీజేపీ బి ఆర్ ఎస్ పార్టీలు మేక తోలు కప్పుకున్న తోడేలు ల వ్యవరస్తున్నాయని ఆయన మండిపడ్డారుబీసీలలో సామూహిక తిరుగుబాటు వచ్చిన నాడు మాత్రమే రాజ్యాంగ బద్ధమైన హక్కులు సాధించబడతాయాని ఆ నాటి తెలంగాణ రైతంగా సాయుద పోరాటం అయిన మొన్నటి తెలంగాణ స్వరాష్ట్ర సాధన అయిన ప్రజలు తిరుగుబాటు తోనే సాధ్యం అయిందని కాబట్టి బీసీ సమాజం ఐక్యం గా తిరుగుబాటు చేసిన నాడు మాత్రమే భావి తరాల పిల్లల భవిష్యత్తు బావుంటుందని ఆయన తెలిపారు.

జులై 10 వ తారీకు నాటికీ మండలం లోని అన్ని గ్రామాలలో కమిటిలను పూర్తి చేసుకోవాలని అన్ని ఆయన సూచించారు వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ సంఘ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ గురించి సూచించారు ఈ కార్యక్రమం లో ఆళ్లకుంట నరసింహారావు, బొడ్డు కృష్ణ, ఎనుమల రాము, మేడేపల్లి వెంకటాచారి, రామ నరసింహారావు,బాలకృష్ణ,భరత్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# SR&BJNR కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారాం పదవి విరమణ కార్యక్రమం

**-పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తన మిత్రుడు కవి డిగ్రీ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారామ్ పదవి విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.సీతారాంను సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తేచేసుకుంటూ వారు ప్రొఫెసర్ గా పనిచేసిన కాలేజ్ మరియు విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడ్డాడడని సీతారాం చేసిన సేవలను కొనియాడారు.నేను మంత్రిగా ఉన్న సమయంలో డిగ్రీ కాలేజ్ న్యాక్ AA++ కేటగిరి కోసం చాలా కష్టపడిన ఘనత తనదే.ప్రతి విద్యార్థి మేలు కోరుతూ మార్గదర్శకుడిగా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు .సీతారాం కవిగా ఎన్నో నవళులు రచించి ఎంతోమంది ప్రశంసలు పొందారు.నాకు సీతారాం లాంటి స్నేహితుడు దొరకడం చాలా గర్వంగా ఉంది.సీతారాం రాసిన 'కనుక' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# కేంద్రమంత్రి అమిత్ షా చే నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం



**-హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన తుమ్మల**

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ఆదివారం ప్రారంభమయింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్ధతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థీరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించాలని, మార్క్ ఫైడ్ నాఫెడ్ వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యూమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐ సి ఏ ఆర్ యు జి సి మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని,భౌగోళిక సూచిక ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు.పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఉపాధి హామీ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి.ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు. భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%రి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ**
**-స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి కృషి చేస్తా

**-సేవా సమితి కళ్యాణమండప నూతన అధ్యక్షుడు కట్టా**





**వైరా సూర్య మేజర్ న్యూస్:-**

కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తానని సేవా సమితి కళ్యాణ మండప నూతన అధ్యక్షుడు కట్టా కృష్ణార్జునరావు అన్నాడు. వివరాలు లోకి వెళితే వైరా నియోజకవర్గ కేంద్రంలో కమ్మ జన సేవా సమితి సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య సమన్వయకర్తలుగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కమ్మ జనసేవా సమితి ఫౌండర్ అడపా అప్పారావు,ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్,మందాడపు మధుసూదన్రావులు వ్యవహరించారు. ఈ సమన్వయకర్తల సమన్వయంతో నియోజకవర్గ కేంద్ర కమ్మ జనసేవ సమితి కళ్యాణమండపానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.వైరా నియోజకవర్గ కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జున రావు,ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా చింత నిప్పు రాంబాబు,జాయింట్ సెక్రటరీగా సూర్యదేవర శ్రీధర్,కోశాధికా ఏనుగు హనుమంతురావు, గౌరవ సలహా మండలి అధ్యక్షులుగా రామనేని



రామస్వామి, చింతనిప్పు వెంకటయ్య,దామా వీరయ్యలను సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వంర్‍రావు మాట్లాడుతూ కమ్మ జన సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు కట్టా కృష్ణ అర్జున్ రావు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, కమ్మజన సేవా సమితి కళ్యాణ మండప అభివృద్ధికి కృషి చేస్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నిర్వాహకులు,కమ్మ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.